


RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

ఆదివారం, మార్చి 30 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 170



### విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం
## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

**సిమ్లా,మార్చి29:** తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభు త్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమా చల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదు ర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

### మయన్మార్‌లో వరుస భూకంపాలు
# భారత్ సాయం అందచేత

**న్యూఢిల్లీ,మార్చి29:** మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి




సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి.

### హైదరాబాద్‌లో లింక్
## రోడ్ల నిర్మాణం
### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,మార్చి 29:** హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### రవీంద్రభారతిలో ఉగాది పురస్కారాలు
## అందచేయనున్న ప్రభుత్వం
### ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గవ్నర్, సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి29 :** విశ్వావసు ఉగాది వేడుకలు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రవీంద్రభారతిలో జరుగనున్నాయి. ఈ మేరకు సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేసింది. పంచాంగ శ్రవణంతో పాటు, ఉగాది పురస్కారాలను సిఎం రేవంత్ రెడ్డి అందచేయ నున్నారు. వివిధ రంగాలకు చెందిన వారికి ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. ఉగాది వేడుకల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.. ఇదిలావుంటే ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేంవత్ రెడ్డి సహా మంత్రులు, ఇతర నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీలో గాలింపు చర్యలు



**నాగర్‌కర్నూల్, మార్చి29:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు నిర్విరామంగా కృషిచేస్తున్నా యి. ప్రమాదం జరిగి 36 రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ ఇద్దరు ఇంజనీర్ల మృతదేహాలు మాత్రమే లభించాయి. మిగిలిన ఆరుగురి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోజు మాదిరి గానే శనివారం ఉదయం సైతం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్ క్యాడవార్ డాగ్స్ వంటి రిస్క్యూ టీంలు సహాయ చర్యలు చేపట్టేందుకు సొరంగంలోకి వెళ్లాయి. ఇంత శ్రమిస్తున్న శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదన్న ఆవేదనతో అధికారులు, రెస్క్యూ బృందాలు, కార్మికులు ఉన్నారు. సొరంగంలోకి ఉబికి వస్తున్న నీటి ఊటను నిలువరిస్తే తప్ప సహాయక చర్యలు ముందుకు సాగవనేది రెస్క్యూ బృందాలు చర్చించుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రత్యేక అధికారి శివశంకర్ ఎప్పటి కప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ సల హాలు సూచనలు చేస్తూ అత్యాధునిక పరిక రాలతో సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తేలేకపోతున్నారు.

### కొడంగల్ ప్రజల సమస్యలు తీర్చేందుకు
# ఎప్పుడూ సిద్ధమే
### ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిఎం రేవంత్



**కొడంగల్,మార్చి29:** తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో... ఏం చేయనో... మీకంటే ఎక్కు వగా ఎవరికీ తెలియదని చెప్పారు. శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని... మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు.

### ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు
## ప్రధాని మోడీకి రాహుల్ లేఖ



**న్యూఢిల్లీ,మార్చి29:** ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండ మాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అను మతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు- లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందున్నారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం
## పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**సూర్యాపేట,మార్చి29 :** సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు.



## ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ
### పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి

**అమరావతి,మార్చి 29:** ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
### విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




**విజయవాడ,మార్చి29:** ఫ్రీ పథకాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెలంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు.

# శ్రీరామనవమి కళ్యాణోత్సవం చేయడానికి..

**హనుమాన్ గుడి నాసరుపుర లో ..గుడికి విరాళానికి సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు.**





**సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట పట్టణంలోని నాసర్ పుర లో హనుమాన్ గుడి కి విరాళంగా ముందుకొచ్చిన దాతలుగా... గత 12 సంవత్సరాలు నుంచి శ్రీరాముల కళ్యాణం ఘనంగా పెద్ద ఎత్తున జరుపుకోవడం జరిగింది. ఈసారి కూడా నాసర్ పుర వీధిలో ఉన్న కుల సంఘాలు, యూత్ సంఘాలు, అందరూ కలిసికట్టుగా హనుమాన్ గుడి అలంకరణకు, శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ గుడిలో కళ్యాణం ఘనంగా జరగడానికి, గుడి విరాళంగా సహకరించడానికి వచ్చిన పెద్దలు అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ జింగిటి కనకరాజు వారి తండ్రి కీర్తిశేషులు రామయ్య, తమ్ముడు కీర్తిశేషులు జంగిటి వెంకట్ జ్ఞాపకార్థంగా గుడిని అందంగా అలంకరించడానికి రంగులు వేయించడం జరుగుతుంది. కొంతమంది పెద్దలు అన్నదానాలు కోసం రైస్ బ్యాగులు.. మరికొంతమంది వారికి తోచినంత గుడికి విరాళం అందించడం జరుగుతుంది. ఇంకా ఎవరైనా ముందుకొచ్చి గుడికి విరాళంగా అందివ్వగలరని కోరుచున్నారు. ఈ శ్రీరాముల కళ్యాణ మహో త్సవానికి గల్లీలో ఉన్న యువకులు, ఆడపడుచులు అందరూ కలిసికట్టుగా కళ్యాణ మహోత్సవానికి అందరూ సేవకు స్వచ్ఛందంగా రావడం జరుగుతుంది. మూడు , నాలుగు వేల మందికి అన్న ప్రసాద్ పెట్టడం జరుగుతుంది. ప్రతి మంగళ వారం రోజున అన్నదానం ఉంటుంది. కాబట్టి అన్నదాతలుగా ముందుకు వచ్చి ఇవ్వగలరు. దేవస్థానం పూజారి అంజన్న.

# సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్ లో నేడు "ఉగాది ఉత్సవం

**విశ్వావసు నామ పంచాంగ శ్రవణంఉగాది కవి సమ్మే ళనంకవులకు, కవయిత్రులకుప్రముఖులకు సన్మానం.హాజరు కానున్న మాజీమంత్రి హరీష్ రావుసిద్దిపేట ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చిన నిర్వహణ కమిటీ.**



**సిద్దిపేట జిల్లా** విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని సిద్దిపేట పట్టణం కోటిలింగాలగుడి వెనక ఉన్న బ్రాహ్మణ పరిషత్ సంక్షేమ సదనం భవనం లో "ఉగాది ఉగాది ఉత్సవం " జరుగుతుందని ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు శనివారం బ్రాహ్మణ పరిషత్ భవనం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వేలేటి రాధాకృష్ణ శర్మ, మంగు హరిహరావు, దూస కంటి సత్యనారాయణ,, వేలేటి భాస్కర శర్మ, కలకుంట్ల వెంకట నరసింహా చార్యులు, కలకుంట్ల రంగాచార్యులు,కలకుంట్ల శేషు కుమార్, జక్కాసపురం నాగరాజు శర్మ, బ్రంహోభట్ల నాగరాజు శర్మ, నాగరాజు శర్మ,శనగల శేఖర్ శర్మ,ఒడితెల రమేష్, శాస్త్రుల విజయ్ కుమార్,, గండికోట రాజు తదితరులు మాట్లాడారు. ఉగాది ఆదివారం రోజున సాయంత్రం ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిధిగా హాజరు అవుతారని తెలిపారు. 4:30కి బ్రాహ్మణ పరిషత్ భవనం లో ఉగాది కవిసమ్మేళనం ప్రారంభం అవుతుందని తెలిపారు. సిద్దిపేట కు చెందిన కవులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు.. 6:30 కి పంచాంగ శ్రవణం ప్రారంభం అవుతుందని తెలిపారు.. ప్రముఖ గేయ రామాయణ గాథ కథకులు బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహ రామశర్మ, పంచాంగ శ్రవణం చేస్తారని తెలిపారు. ఈ సందర్బంగా సిద్దిపేట పేటకు చెందిన వివిధ రంగాల్లో సేవలు అం దిస్తున్న ప్రముఖులకు సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్య అతిధి హరీష్ రావు చేతుల మీదుగా సన్మానం చేస్తారని తెలిపారు.. కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేట లో 40 ఏండ్ల క్రితం మాజీ సీఎం కేసీఆర్ దేశం లోనే మొట్టమొదటి బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రభుత్వ నిధులతో నిర్మింప జేశారని తెలిపారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సుమారు కోటి రూపాయల నిధులతో పరిషత్ భవనాన్ని ఆధునీకరింపజేశారని తెలిపారు. హరీష్ రావు సూచన మేరకు పరిషత్ భవనం లో ఉగాది ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని సిద్దిపేట పట్టణ ప్రజలు ఈ ఉత్సవానికి హాజరుకావాలని పిలుపు నిచ్చారు...

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం





**తంగళ్ళపల్లి మార్చి 29** తంగళ్ళపల్లి మండలం బద్దనపల్లి గ్రామంలో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులం దరూ అప్రమత్తంగా ఉండాలని పశువులకి ఇచ్చే వ్యాక్సిన్ సకాలంలో ఇప్పించి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త వహించా లని కోరారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇట్టి కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, డైరెక్టర్లు ఆరేపల్లి బాలు, శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె కె టోని,పశు వైద్య అధికారులు పాల్గొన్నారు.అక్షర గెలుపు

తంగళ్ళపల్లి మార్చి 29 తంగళ్ళపల్లి మండలం బద్దనపల్లి గ్రామ ంలో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని పశువులకి ఇచ్చే వ్యాక్సిన్ సకాలంలో ఇప్పించి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, డైరెక్టర్లు ఆరేపల్లి బాలు, శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె కె టోని,పశు వైద్య అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత గుండు ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు జరిపిన గోపాలరావు పల్లె యువకులు





**తంగళ్ళపల్లి మార్చి 29** గోపాల్రా వుపల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత గుండు ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన గ్రామ యువకులు.( గామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నీళ్ల సౌలభ్యం కోసం రంజాన్ లను అందజేసి పండ్లు పంపిణీ చేసిన యువకులు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు గామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చేరుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని మాట్లాడిన యువకులు. ప్రేమ్ కుమార్ కి జన్మ దిన శు భాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేతా బొల్లి రామ్మోహన్ మరియు మాట్ల మధు. ఈకా ర్యక్రమంలో ఎడ్ల అజయ్,జనగాం సన్నీ ,మహ ంకాళి,స్వామి,జనగాం బన్నీ,మునిగే మధు ,మునిగే ఆది తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిటీ స్టైల్ జిమ్ లో నిర్వహించవలసిన పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు అనివార్య కారణముల వలన ఏప్రిల్ 9కి వాయిదా

**జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాచలం హైదరాబాదులోని రామంతపూర్ లో ఏప్రిల్ 18,19 తారీకులలో జరిగే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ మరియు మే నెలలో జరిగే ఎక్యిప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లాస్థాయి ఎంపి కలను నిర్వహించవలసి ఉండగా ఏప్రిల్ ఒకటవ తారీఖున సిటీ స్టైల్ జిమ్ లో నిర్వహి ంచుటకు గాను మీడియా ప్రముఖంగా తెలియ జేయడం జరిగినది. కానీ కొన్ని సాంకేతిక అని వార్య కారణాలవల్ల, ఈ యొక్క జిల్లాస్థాయి ఎంపిక పోటీలను ఏప్రిల్ 9వ తేదీన యధా విధిగా భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లోని, సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో నిర్వహించ బడతాయి.సబ్ జూనియర్, జూని యర్, సీని యర్, మాస్టర్ కేటగిరీలలో పురు షులు మరి యు మహిళలకు అన్ని విభాగాలలో పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు వారి యొక్క ఒరిజినల్ ఆధార్ కార్డుతో రావలసిందిగా కోరుచున్నాము. పోట ీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జీవినిర్వహించ బడతాయి. సబ్ జూనియర్, జూని యర్, సీని యర్, మాస్టర్ కేటగిరీలలో పురు షులు మరి యు మహిళలకు అన్ని విభాగాలలో రామిరెడ్డి , వైస్ ప్రెసి డెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాది, కారి మహంతి వెంకటకృష్ణాజి ( సీని యర్ నేషనల్ పవర్ లిఫ్టర్) జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభన్ నాయక్ మరియు డి వి శంకర్రావు ఎస్ బి ఐ రిటైర్డ్ మేనేజర్ ) తదితరులు పాల్గొన్నారు.

# గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న షీ టీం ఎస్సై రమాదేవి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**మార్చి 29.** కొత్తగూడెం కూలీ లైన్ అంగన్వాడీ సూపర్వైజర్ అంగనవాడి టీచర్స్ నిర్వహించిన గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అనే అంశం పైన అవేర్నెస్ ప్రోగ్రాం కూలీ లైన్ హైస్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షీ టీమ్ ఎస్సై రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ సమానత్వం, మహిళా సాధికారత, చదువు వల్ల కలిగే ఉపయోగాలు, మహిళలు, సమాజం లో ఆడపిల్లలు ఎదురుకునే సమస్యలు, షీ టీమ్ పాత్ర, గురించి అవగాహనా కల్పించడం జరిగింది,ఆడపిల్లలు బాగా చదివి ఉద్యోగం చేయడం వల్ల మానసికంగా దైర్యంగా ఉండొచ్చు, ఏదైనా సమస్యని ఎదురుకునే దైర్యం, అన్యాయం జరిగితే ప్రశ్నించే దైర్యం వస్తుంది అన్నారు. తనతో పాటు తన కుటుంబానికి దైర్యం ఇవ్వ చ్చు, సమాజంలో గౌరవం, గుర్తి ంపు పొంద వచ్చు. ఆడపిల్లలు సమాజంలో కానీ ఇంట్లో కానీ ఎలాంటి వేధింపులకి గురైన నిర్భ యంగా షీ టీమ్ ని సంప్రదించొచ్చు అని వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని తెలిపారు. టీమ్ ఫోన్ 8712682131 నెంబర్ కి కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వగలరు అని తెలపడం జరిగింది .ఈ కార్యక్రమాం లో కూలీ లైన్ అంగన్వాడీ సూపర్వైజర్ శారద, ప్రధానోపాధ్యాయుడు లాలు, అంగన్వాడీ టీచర్స్, స్కూల్ సిబ్బంది, షీ టీమ్సిబ్బంది,విద్యార్థులుపాల్గొనడంజరిగింది.9

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం వెలకట్టలేనివి

**- పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి ..**
**- ఉగాది పురస్కార అవార్డ్ ప్రధానం చేసిన తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం ..**
**- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి ..**





**తూప్రాన్, మార్చి29, మెదక్ టుడే న్యూస్.** సైనికులు దేశం కోసం సేవ చేస్తే పారిశుద్ధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారని తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉదయం తూప్రాన్ మున్సిపల్ సిబ్బందికి ఉగాది పర్వదిన సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార అవార్డ్ లు తన చేతుల మీదుగా ఇవ్వడం గర్వించదగినదని వారి సేవలను గుర్తించి ఉగాది పురస్కార అవార్డ్ ప్రధానోత్సవము చేయడం తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం అని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పట్టణాల్లో, పల్లెల్లో వీధులు శుభ్రంగా ఉండడానికి కారణం కేవలం పారిశుధ్య కార్మికులు మాత్రమే అని అలాంటి వారికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు. ప్రతి పారిశుధ్య కార్మికునికి స్టీల్ వాటర్ బాటిల్ ను తన వంతుగా ఉచితంగా అందిస్తానని పేర్కొంటూ అప్పటికప్పుడే ఒక మూడు నాణ్యమైన మిల్టన్ కంపెనీకి చెందిన స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. మిగతా వారికి ఇవ్వడానికి మున్సిపల్ కమిషనర్ కు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణ లో పారిశుధ్య కార్మికులు పడుతున్న పాట్లు కృషి అభినంద నీయమని ప్రతి పనికి ముందుండి సేవలు అందిస్తున్న పారిశు ధ్య కార్మికుల సేవలు అభినందనీయం అని పేర్కొంటూ అలాంటి వారికి తూప్రాన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా సన్మాన పత్రం బహుకరించడం అందరూ మరింత బాధ్యతగా వ్యవహరించి ఉత్తమ సేవలు అందిస్తారని తెలిపారు. తూప్రాన్ ప్రెస్ క్లబ్ నాయకులు వార్తల సేకరణలో ఎంతో బిజీగా ఉన్నా ఇంత మంచి కార్యక్రమానికి ఆర్గనైజ్ చేసి పారిశుధ్య కార్మికుల సేవలు గుర్తించి చిరకాలం నిలిచే సర్టిఫికెట్ అందజేయడం వారి పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మండుటెండలో సైతం నిలిచి ప్రజలకోసం అహర్నిశలు చేస్తున్న కృషి సేవా అభినందనీయమని వారి సేవలను శ్లాఘించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయపాలెం వేణుగోపాల్, భాస్కర్ గౌడ్ లు ఒకరోజు ముందు వారి ధృఢ సంకల్పంతో ముందుకు వచ్చి అమలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయపాలెం వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి జీ. భాస్కర్ గౌడ్, ముఖ్య సలహాదారు సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ లయన్ డాక్టర్ జానకిరామ్, సీనియర్ జర్నలిస్ట్ లు ఆర్.శివశంకర్ గౌడ్, పి.ఆంజనేయులు గౌడ్, పి.నగేష్ గుప్త, ఎస్.సందీప్ కుమార్, వి.శివ కృష్ణ గౌడ్, సర్గల స్వామి, జయపాల్ రాథోడ్, మచ్చ యాదగిరి, బాలసాయి హరిప్రసాద్, భూషణం చారి, కోవూరు శ్రీనివాస్ గుప్త లు పాల్గొనగా కార్యక్రమానికి అన్ని తానై నడిపించిన సీనియర్ జర్నలిస్ట్ కడిమే మోజెస్ తోపాటు మున్సిపల్ మేనేజర్ ఏ.రఘువరన్, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ కు లక్ష్మీపూర్ యువకుడి ఎంపిక



**తంగళ్ళపల్లి మార్చి 29** అగ్నివీర్ కు తంగళ్ళపల్లి మండలంలక్ష్మీపూర్ గ్రామానికి చెందిన యువకుడు వట్టిమల్ల సాయితేజ ఎంపికయ్యారు.సాధారణ కుటుంబానికి చెందిన వట్టిమల్ల సాయితేజ స్థానికంగానే విద్యను పూర్తి చేశారు. తల్లిదండ్రులులక్ష్మణ్ , రాణి లు వ్యవసాయ పనులు చేస్తూ కుమారుడిని చదివిపించారు.దీంతో పాటు లక్ష్మణ్ స్కూల్ కు ఆటో నడిపేవాడు.తల్లిదండ్రుల కష్టాన్ని చేస్తూ పెరిగిన సాయితేజభారతదేశ సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో సాయితేజ గత రెండేళ్ళుగా కరీంనగర్ లో ఉంటూ శిక్షణ పొందుతున్నాడు.ఇటీవలే ప్రకటించిన అగ్నివీర్ జనరల్ డ్యూటీ కేటగిరి ఫలితాల్లో ప్రతిభకనబరిచి తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడుఅగ్నివీర్ కు ఎంపికైన యువకుడు సాయితేజ ను గ్రామ యువకులు , పెద్దలు అభినందనలు తెలిపారు.

# విశ్వావసు సుగంధాలు

విశ్వావసు ఆరంభ శుభ గడియలు
చైత్ర మాసపు తొలి అడుగులు
ఉగాది సందడుల హరివిల్లులు
షడ్రుచుల పచ్చడి ఆస్వాదనలు
జీవితంలో చేదైన కష్టనష్టాలు
బతుకుల్లో తీపి సుఖసంతోషాలు
పులుపు కూర్చిన ఆయురారోగ్యాలు
కారం ఘాటు పచ్చడి ప్రసాదాలు
చిటికెడు ఉప్పు చేయు ఉపకారాలు
నోరూరించే పసందైన బక్షాలు, బొబ్బట్లు
ప్రకృతి మాతకు శతకోటి ప్రణామాలు !
వ్యాపార వస్తువులైన డిజిటల్ ప్రేమలు
క్విడ్ ప్రో కో సిద్ధాంతాలైన సంబంధాలు
ఆవిడ చుట్టు అశ్లీల ముళ్ల చూపు
లుప్రకృతికి తూట్లు పొడిచే కేటుగాళు
అమ్మపాలను అమ్ముకునే అకాలాలు
ౢఆస్తులు, ఓట్ల చుట్టూ రాజకీయాలు
అధికారికి శక్తినిస్తున్న అమ్యామ్యాలు
!విశ్వావసు తరమాలి అమానవీయతలు
చిగురింపజేయాలి నైతిక విలువలు
అక్రమార్కుల ఒల్లంతా కొరడా వాతలు
సాపు చేయాలి సైబర్ నేరగాళ్ల వీపులు
దూగడ పట్టాలి దుశ్శాసన ఆలోచనలు
దేహశుద్ధితో అర్భులు వెన్నుపోటుగాండ్లను
వెకిలి నవ్వుల వెనుక విష భావనలు
'అయితే నాకేంటి' అంటున్న అసురులు !
జీవన ఆయుధాలకు పదునుపెట్టి..
నరకాలి మృగాళ్ల అశ్లీల దుర్బుద్ధులు
ప్రక్షాన చేయాలి కౌరవ పాలనలు
షడ్రుచుల పచ్చడి ఆస్వాదనలు
జీవితంలో చేదైన కష్టనష్టాలు
బతుకుల్లో తీపి సుఖసంతోషాలు
పులుపు కూర్చిన ఆయురారోగ్యాలు
కారం ఘాటు పచ్చడి ప్రసాదాలు నీతి
నియమాలకు కట్టాలి పట్టాలు
చదువుకు తోడవ్వాలి విలువలు
రేపటి తరానికి ఇవ్వాలి ఆరోగ్య గాలులు
నిర్మించాలి సత్ప్రవర్తన రాచ మార్గాలు
భూమాతకు కట్టాలి హరిత చీరలు
విశ్వావసు వడ్డించాలి పరమానందాలు !
మధుపాళీ

## విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**మార్చి 29.** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగ విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్ర మంలో మాట్లాడుతూ క్షణికావేశం లో చేసిన నేరాలతో ఖైదీలుగా మారి జైలు జీవితం భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అనా రు. విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగ జైలులో ఉన్నట ువంటి ఖైదీలకు విచారించి న్యాయ వాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమి ంచనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు, ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
ఆదివారం, మార్చి 30 2025

## ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మానం చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హరీష్ రావు



**మెదక్ మర్చి 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ఈ రోజు హైదరాబాద్ పట్టణంలో ఎమ్మెల్సీ శేరిసుభాష్ రెడ్డి పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా శాసనమండలిలో సేవలు అందించినందుకు గాను వారి కృషి మరియు సేవలను గుర్తు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హరీష్ రావు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అందించిన సేవలను స్మరించుకొని సత్కారం చేయడం జరిగింది,వారి సేవలను కొనియాడుతూ వారు మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని కోరుతూ,ప్రజలకు సేవలు అందించే శక్తిని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని కోరుతూ, వారిని శాలువా తో సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ మాజీమంత్రి హరీష్ రావు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ శంబిపూర్ రాజు,ఎల్ రమణ తదితరులు ఉన్నారు.

## మెదక్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి




**మెదక్ మార్చి 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం ( శ్రీ విశ్వవసు నామ సంవత్సరం) సందర్భంగా మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో అందరికీ శుభమే జరగాలని ఆకాంక్షించారు. ఈ పండుగను ఆనందంగాను, ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతోను, అష్టైశ్వర్యాలతోను తులతూగాలని అభిలాషించారు.

## కుంటి నర్సింలు కుటుంబానికి ఆర్థిక సాయం గట్టు ప్రశాంత్




**మెదక్ జిల్లా రామాయంపేట మండలం మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** రామయంపేట్ మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన కుంటి నర్సింలు మరణించడం జరిగింది. వీళ్లది పేద రిక కుటుంబం ఇది తెలుసుకున్న అదే గ్రామాని ి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతుడి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం చేశాడు. ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్ కు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఇట్టి కార్యక్రమంలో ఆయనతోపాటు గౌరు వినోద్ కుమార్ జిన్న తిరుపతి గట్టు స్వామి, షేర్ప ల్లి బూదయ్య కొంతలపల్లి దయాకర్ రామస్వామి ల్యాగల శ్రీకాంత్సునీల్, మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మెదక్ జిల్లా ప్రజలకు ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ మర్చి 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** శనివారం నాడు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు తెలుగు సంవత్సరాది ఉగాది పండగ మరియు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో తీపి చేదు పచ్చళ్ళు కలగలిపి ఆస్వాదిస్తూ శాంతి సౌభాగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగ, ముస్లిం సోదరుల పవిత్ర మాసం రంజాన్ పండగలు ఏకకాలంలో వస్తున్నందున కులమతాలు వేరైనా మొదటిగా మనమందరం భారతీయులమన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. వివిధ మతాలకు చెందిన పండగలు ఏకకాలంలో వస్తున్నాయని, ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందన్నారు. ఎలాంటి గొడవలకు తావులేకుండా, కుల-మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. సంఘవిద్రోహశక్తులు ఎవరైనా మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన, సామాజిక మాధ్యమాలలో పోస్టులు చేసినా వారిపైన చట్ట పరంగా కఠిన చర్యలుంటాయన్నారు.ప్రజలకు పూర్తి భరోసా భద్రత కల్పిస్తామని, పండుగల సందర్భంగా ఇతర మతస్తులను గౌరవిస్తూ పండగలు జరుపుకోవాలని, జిల్లా ప్రజలు ఐక్యతను చాటాలని, అలాగే పండగ సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ ఉదయ్ కుమార్ తెలిపారు.

## కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




**మెదక్ మార్చి 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని... శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భం గా..జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడి లా షడ్రుచులు నిండి ఉండాలని,ప్రజలందరూ.. తమ కుటుంబ సభ్యులతో పండుగ ను ఆనందం గా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు

# హిందూ నూతన సంవత్సర పర్వదినం - ఉ(యు)గాది

(30 మార్చి "విశ్వావసు ఉగాది పర్వదినం" సందర్భంగా) ఉగాది లేదా యుగాది అనబడే "చంద్ర - సౌర క్యాలెండర్" లేదా "పంచాంగం" ప్రకారం దక్షిణ భారత తెలుగు రాష్ట్రాలు, కర్నాటక ప్రజలు ఘనంగా నిర్వహించుకునే నూతన సంవత్సర తొలి రోజు వేడుక. యుగ అనగా యుగం అని, ఆది అనగా ప్రారంభ లేదా తొలి రోజు అని అర్థం. యుగాది అనగా యుగానికి మొదటి రోజు అని అర్థం చేసుకోవాలి. పంచాంగ వివరాల ప్రకారం 60 సంవత్సరాల క్యాలెండర్ లేదా "సాకా సంవత్" ప్రకారం, గ్రెగోరియన్ క్యాలెండర్ తేదీ 30 మార్చి 2025న విశ్వావసు నూతన సంవత్సరం ప్రారంభం అవుతున్న శుభ గడియల్లో చైత్ర మాస వేళ ఉగాది పర్వదినాన్ని జరుపుకోవడం అనాదిగా వస్తున్నది. ఉగాది పర్వదినాన పరమార్థం: ప్రతి ఏట మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ఈ పండుగ వస్తుంది. 12వ శతాబ్దపు గణితశాస్త్రవేత్త ్రాస్కరాచార్య ప్రారంభించిన ఉగాది పండుగను కృష్ణావతార సమాప్తి తర్వాత నిర్వహించడం విశేషం. పురాణాల ప్రకారం రాముడు వనవాసం పూర్తి చేసి అయోధ్యకు వచ్చిన శుభ గడియలను ఉగాదిగా భావిస్తారు. విశ్వాన్ని బ్రహ్మ సృష్టించిన తొలి రోజుగా కూడా ఉగాదిని పరిగణిస్తారు. భారతంలో పలు పేర్లతో యుగాది ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో ఉగాది పండుగ జరుపుకుంటూ ఉండగా మహారాష్ట్రలో 'గుడి పడ్వా', తమిళనాడులో 'పతండు', అస్సాంలో 'బిహూ', పంజాబ్‌లో 'బైసాఖీ', రాజస్థాన్‌లో 'తపన', మణిపూర్‌లో 'సాహిబ్ నోంగ్మా పంబ', పశ్చిమ బెంగాల్లో 'నబ వర్షా', సింధు సమాజంలో 'చెట్టీ ఛాంద్?' పేర్లతో ఉగాదిని జరుపుకోవడం మన భారతీయ సాంప్రదాయం. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, వ్యవసాయ సీజన్ ప్రత్యేకతగా ఉగాది పర్వదినం జరుపుకుంటున్నాం. ఆనందం, సంపదలు, సమన్వయ సమాజ వేడుకగా ఉగాదికి గుర్తింపు ఉన్నది. షడ్రుచుల ఉగాది పచ్చడి పరమార్థం: ఉగాదితో మొదలై నవరాత్రుల పాటు దుర్గా మాతను పూజించే సంస్కృతి కూడా ఉన్నది. ఈ పర్వదినం రోజున తైల మర్ధనంతో స్నానాలు చేసి, తీపి చేదుల కలయికగా షడ్రుచుల ఉగాది పచ్చడి (వేప పువ్వు, మామిడి ముక్కలు, తమిళనాడులో 'పతండు', అస్సాంలో 'బిహూ', పంజాబ్‌లో చింతపండు, బెల్లం లేదా చక్కెర, కారం లేదా పచ్చి మిరపకాయ, ఉప్పు)ని తీర్థ ప్రసాదాల వలె తీసుకొని జీవితంలో కష్టసుఖాలను పంచుకునే ధైర్యాన్ని పోగుచేసుకొని, మందిరాల్లో పూజలు చేసుకొని, ఊరు వాడ సంబరాలు చేసుకొని, భక్షాలు లేదా బొబ్బట్లు లాంటి రుచికరమైన పిండి వంటలతో సరదాగా, భక్తి భావనలతో పంచాంగ శ్రవణాలకు హాజరై తమ రాశీ ఫలాలను తెలుసుకోవడం ఆచారంగా వస్తున్నది. ఆరు రుచుల ఉగాది పచ్చడి జీవిత పరమార్థాన్ని వివరిస్తుంది. కష్టాల్లో కుంగడం, సుఖాల్లో పొంగడం సరియైన జీవన విధానం కాదని ఉగాది పర్వదినం బోధిస్తున్నది. ఆశావహ దృక్పథ సుగుణం, పరస్పర సహకార భావన, ఐక్యత, వివేకవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకొని పౌర సమాజం శాంతి సౌభాగ్యాలతో ముందుకు సాగాలని కోరుకుందాం. విశ్వావసు సంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలియజేద్దాం. డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఒవైసీసహా ఎవరు అడ్డుపడ్డా..

**వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదుఅతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యంమజ్లిస్ దేశద్రోహ పార్టీమతం కోణంలో అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారుదేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోందేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉందికరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్..కరీంనగర్ లో బండి సంజయ్ ను సన్మానించిన న్యాయవాదులున్యాయవాదుల కాన్ఫరెన్స్ హాలు కోసం రూ.50 లక్షలిస్తానని హామీ**




**కరీంనగర్** : భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహనా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. ఈరోజు కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే...ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా..వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం.
ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం. మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది.వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి. అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహనా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహనా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు... దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది.

# సాలెహ్ నగర్ ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్.. ఎంఐఎం నేతలు, ఈద్గా ముతవల్లి

**కరీంనగర్, కొత్తపల్లి మార్చ్ 29:-** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం సాలెహ్ నగర్ ఈద్గా వద్ద నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మున్సిపల్ ఈఈ శ్రీనివాస్ లతో కలిసి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, ఈద్గా ముతవల్లి షేక్ అబూ బకర్ ఖాలీద్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీకి చెందిన పలువురు మాజీ కార్పొరేటర్లతో కలిసి పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈద్ నమాజ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈద్-ఉల్-ఫితర్ రమజాన్ నమాజ్ ఆచరించేందుకు సుమారు 25వేల మంది పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలిరానున్న నేపథ్యంలో ప్రభుత్వపరంగా చేస్తున్న ఏర్పాట్లు, వసతులు అందరికీ సౌకర్యవంతంగా ఉండాలని, గులాం అహ్మద్ హుస్సేన్, ముతవల్లి షేక్ అబూ బకర్ ఖాలీద్, అబ్బాస్ సమీలు



మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. నగరంలోని ఆరుచోట్ల ఈద్గాల వద్ద ఎంఐఎం పార్టీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వపరంగా ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని గులాం అహ్మద్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల అధికారులు నమాజ్ ఆచరించేందుకు వచ్చే వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని, షామియానాలతోపాటు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ప్రత్యేకంగా ఆర్టిసి వర్క్ షాప్ వరకు సౌండ్ సిస్టం వినిపించేలా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, ఖమరుద్దీన్, నాయకులు అబ్దుల్లా ఖాన్, యునూస్, ఎస్సార్ డెకోరేటర్స్ యజమానులు రిజ్వాన్, షాకిర్, మున్సిపల్ అధికారులు లచ్చిరెడ్డి, సల్మాన్, ఖాలీద్, బీఆర్ఎస్ నాయకులు మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ పార్లర్లను ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి.

**సంగారెడ్డి** : తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ వారి విజయ డైరీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మరియు రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ గోపల్ సింగ్ పాల్గొన్నారు. మహిళా శక్తి ఆధ్వర్యంలో విజయ డైరీ బైపాస్ రోడ్ నందు గల జిల్లా మహిళా సమైఖ్య భవన సముదాయం లో విజయ డైరీ పార్లర్ ను, మరియు ప్రభుత్వ వైద్య కళాశాల నందు విజయ డైరీ పార్లర్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయ డైరీ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా పట్టణంలోని అన్ని ప్రధాన కూడలిలో విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. విజయ ఉత్పత్తులు నాణ్యమైనవి అని ప్రజలు అందరు విజయ పాలు మరియు పాల పదర్థాలను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్బంగా మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలల్లో విజయ పార్లర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తద్వారా యువతకు ఉపాధి కల్పించే ఏర్పా ట్లు చేయనున్నట్లు తెలిపారు. భవన సముదాయం లో విజయ డైరీ పార్లర్ ను, మరియు ఈ సందర్బంగా చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రదేశాలలో విజయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచే క్రమంలో హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాలకు వాహనాలు ఏర్పాటు చేసి విజయ పాలు మరియు పాల ఉత్పత్తులు సరఫరా చేస్తామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేయవచ్చునని తెలిపారు. దీని ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విజయ పాలు లభ్యం అవుతున్నాయని, ప్రజలందరు విజయ తెలంగాణ" ఉత్పత్తులనే వాడాలని కోరారుజిల్లాలో విజయ పాల విక్రయాలు



పెంచుకొనుటకు మరిన్ని విజయ డైరీ పార్లర్ లను ఏర్పాటు చేస్తామని, విజయ ఉత్పత్తులు అందరికి అందుబాటులో ఉంచుటకు చేర్యాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, జనరల్ మేనేజర్ మధుసూధన్ రావ్, విజయ డైరీ ఉద్యోగులు, పాడి రైతులు పాల్గొన్నారు.

మెదక్ టుడే MEDAK TODAY RNI NO : TELTEL/2023/88524
ఆదివారం, మార్చి 30 2025

# వర్మ బ్లాక్ మెయిలర్-వైసీపీతో టచ్ లో ముద్రగడ కూతురి షాకింగ్


**పిఠాపురం:**ఏపీలో గత ఎన్నికలకు ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోసం పిఠాపురం సీటులో పోటీ నుంచి తప్పుకున్న టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మకు అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చినా వర్మకు చంద్రబాబు ఎమ్మెల్సీ పదవి మాత్రం రాలేదు. వర్మకు ఎమ్మెల్సీ ఇవ్వకుండా పవన్ కళ్యాణ్ అడ్డుపడుతున్నారనే ప్రచారం పిఠాపురంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సాగుతోంది.ఈ నేపథ్యంలో వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం కుమార్తె, జనసేన నాయకురాలు క్రాంతి బార్లపూడి స్పందించారు. వర్మకు ఎమ్మెల్సీ రాకుండా పవన్ కళ్యాణ్ అడ్డుకుంటున్నారన్న ప్రచారానికి ఘాటు కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్సీ పదవిపై వర్మ టీడీపీతోనే తేల్చుకోవాలని, ఇందులో పవన్ కు ఎలాంటి సంబంధం లేదంటూ తేల్చిచెప్పేశారు. అంతే కాదు వర్మ అసంతృప్తిపై ఎదురుదాడి చేసేలా క్రాంతి తన ట్వీట్ లో వ్యాఖ్యలు చేశారు.పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకి పదవి రాకపోవడానికి డిప్యూటీ సీఎం కారణం




కాదని క్రాంతి తేల్చిచెప్పేశారు. అది టీడీపీసొంత వ్యవహారం అన్నారు. మీరూ మీరు తేల్చుకోవాలని సూచించారు. ఈ విషయంలో జనసేన పార్టీపై అక్కసు వెళ్లగక్కడం ఎంత మాత్రం తగదన్నారు. బహుశా మీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు నచ్చక, ముఖ్యమంత్రి మిమ్మల్ని పక్కన పెట్టారని ఎందుకు అనుకోకూడదంటూ ప్రశ్నించారు.రోగం ఒకటి అయితే మందు ఒకటి వేసిన చందంగా మీ పార్టీ మీకు ఛాన్స్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోకుండా జనసేనను ఆడిపోసుకోవడం తగునా అంటూ వర్మను క్రాంతి ప్రశ్నించారు. మీరు చేసే చర్యల వలన ప్రజలకు నష్టం కలిగిస్తున్నారని ఎప్పుడైనా తెలుసుకున్నారా? అసలే కూటమి మధ్య ఐఖ్యత విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వైసీపీకి మీ చర్యలు దోహదం చేసేలా ఉన్నాయని అన్పించడం లేదా ? ఇప్పటికే మీరు వైసీపీ లోకి వెడతారని, ఆ పార్టీ వాళ్ళతో టచ్ లో ఉన్నారని వార్తలు వస్తున్నాయన్నారు. అందుకు తగ్గట్టుగానే వైసిపి మీడియాలో మిమ్మల్ని హైలెట్ చేస్తూ కథనాలు రావడం నిజం కాదా? అని ప్రశ్నించారు.వర్మగారూ మీ వైఖరి మార్చుకోండిపిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఏ పదవి రాకపోవడానికి డిప్యూటీ సీఎం ఏ గారు కారణం కాదు. అది పార్టీ సొంత వ్యవహారం. మీరూ మీరు తేల్చుకోవాలి. ఏపై అక్కసు వెళ్లగక్కడం ఎంతమంత్రం తగదు. బహుశా మీ బ్లాక్ మెయిల్ రాజకీయాలువైసిపి రాక్షస పాలన నుంచి విముక్తి కల్పించాడనికి భేషరతుగా తెలుగుదేశం పార్టీకి కష్టకాలంలో పవన్ కళ్యాణ్ మద్దతిచ్చారని, బీజేపీని కూడా కూటమిలోకి చేర్చారని క్రాంతి తెలిపారు. టికెట్ల విషయంలో కూడా తగ్గి వ్యవహరించారన్నారు. ఫలితంగా ఎన్నో విమర్శలకు గురయ్యారన్నారు. అయినా సంయమనం కోల్పోలేదు సరికదా, కార్యకర్తలను విజయం వైపు అడుగులు వేయించారన్నారు. మీరొక్కరే త్యాగం చేయలేదండి.. జనసేన, టిడిపి, బిజెపిల్లో చాలామంది త్యాగాలు చేసారని తెలిపారు.

# ఏపీలో రేషన్ కార్డులదారులకు తీపి కబురు

**అమరావతి:**ఏపీలో రేషన్‌కార్డుదారులందరికీ ప్రభుత్వం తీపికబురు ఇచ్చింది. ఈకేవైసీ గడువును పొడిగించింది. ఈ గడువు ఈ నెల 31 నాటికి ముగియాల్సి ఉంది. దాన్ని ఇంకో నెల రోజుల పాటు పొడిగించింది. ఈకేవైసీ చేయించుకునే గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచింది. ఆ తరువాత పొడిగింపు ఉండకపోవచ్చని అధికారులు చెబుతున్నారు.నిజానికి- ఈకేవైసీ చేయించుకోవడానికి తుది గడువు ఈ నెల 31. ఈలోగా రేషన్ కార్డుదారులందరూ తప్పనిసరిగా ఈకేవైసీని నమోదు చేయించుకోవాలంటూ మొదట్లో అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను కూడా పూర్తి చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులకు సర్క్యులర్




సైతం ఇచ్చిన విషయం తెలిసిందే.గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించిన యాప్, రేషన్ షాపులోని ఈ-పోస్ ద్వారా ఈకేవైసీని అప్‌డేట్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. రేషన్ కార్డులో పేరు ఉన్న అయిదు సంవత్సరాలు అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు మినహా మిగిలిన వారందరూ కూడా ఈకేవైసీపీని పూర్తి పూర్తి చేయాల్సి ఉంటుందని సూచించారు.అనర్హులను వడపోయడానికే పౌర సరఫరాల మంత్రిత్వ శాఖ ఈకేవైసీ ప్రక్రియను చేపట్టింది. ఒకే ఇంట్లో ఉంటూ రెండు నంబర్ల ద్వారా కార్డులను పొందడం, మరణించిన కుటుంబ సభ్యుల పేర్లను అందులో నుంచి తొలగించకపోవడం, వాళ్ల పేర్ల మీద రేషన్ సహా ఇతర సంక్షేమ పథకాల లబ్దిని పొందుతోండటం వంటివి ప్రభుత్వం దృష్టికి రావడం వల్ల ఈకేవైసీ ప్రక్రియను చేపట్టింది.అటు కేంద్ర ప్రభుత్వం సైతం దీనికి సంబంధించిన ఉత్తర్వులను గతంలో జారీ చేసింది. ప్రతి రాష్ట్రం కూడా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని సూచించింది. దీని వల్ల అర్హులకు మాత్రమే బియ్యం సహా ఇతర నిత్యావసర సరుకులు అందజేయవచ్చనేది ప్రభుత్వ ఉద్దేశం. దీనిపై కొంతకాలంగా అధికారులు కార్డుదారులకు అవగాహన కల్పిస్తోన్నారు.గడువు దగ్గర పడినప్పటికీ- ఇప్పటికీ ఆ ప్రక్రియ పూర్తి కావట్లేదనే ఫిర్యాదులు అధికారులకు అందుతోన్నాయి. కొన్ని చోట్ల ఈ-పోస్ మొరాయించడం, సర్వర్ సమస్యల వల్ల యాప్ తరచూ స్తంభించిపోతోండటం, అందులో వివరాలేవీ అప్‌డేట్ కాకపోవడం వంటి కారణాల వల్ల మరో నెల రోజుల పాటు అంటే ఏప్రిల్ 30వ తేదీ వరకు ఈకేవైసీ గడువును అధికారులు పొడిగించినట్లు తెలుస్తోంది.

# కొడాలికి సీరియస్ హైదరాబాద్ కు ఫ్యామిలీ, వైసీపీ నేతలు



**అమరావతి:**ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ నేతగా పేరున్న వైసీపీ మాజీ మంత్రి కొడాలి నాని కొద్ది రోజుల క్రితం గుండెపోటు రావడంతో హైదరాబాద్ లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. అక్కడ ప్రాథమిక పరీక్షల అనంతరం ఆయనకు గుండెలో కవాటాలు మూసుకుపోయినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు నేతలు ఆరా తీస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కొడాలి పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నట్లు తెలుస్తోంది.కొడాలి నాని గుండె సమస్యలతో బాధపడుతూ తొలుత గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరగా.. అక్కడ ప్రాథమిక పరీక్షల అనంతరం ఆయన్ను స్టార్ ఆస్పత్రికి మార్చినట్లు తెలుస్తోంది. అక్కడికి గుడివాడ వైసీపీ నేతలతో పాటు నాని కుటుంబ సభ్యులు కూడా చేరుకున్నారు. నానికి అక్కడ మరోమారు పరీక్షలు నిర్వహించాక బైపాస్ సర్జరీ చేసే అవకాశాలున్నాయి. రెండు, మూడు రోజుల్లో నానికి బైపాస్ సర్జరీ చేస్తారని తెలుస్తోంది.కొడాని నానికి గుండె పోటు వచ్చిందని తొలుత వార్తలు రాగా ఆయన అనుచరుడు దుక్కిపాటి శశిభూషణ్ మాత్రం జస్ట్ గ్యాస్ట్రిక్ ట్రబుల్ అంటూ మీడియాకు వెల్లడించారు. గుండెపోటు అంటూ వచ్చిన వార్తలు తప్పన్నారు. కానీ ఒక రోజు తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేరుగా డాక్టర్లతో మాట్లాడి ఆయనకు గుండెపోటు వచ్చినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో వైసీపీ అధికారికంగానే ఓ ప్రకటన విడుదల చేసింది. అప్పటి నుంచీ కొడాలి అభిమానుల్లో టెన్షన్ నెలకొంది.వైసీపీ ఈ ప్రకటనలోనే కొడాలి గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపింది. త్వరలో బైపాస్ సర్జరీ నిర్వహించాలా లేక స్టంట్ వేయాలా అన్న దానిపై డాక్టర్లు చర్చిస్తున్నట్లు వెల్లడించింది. ఆ తర్వాత ఆయన్ను స్టార్ అస్పత్రికి తరలించి సర్జరీ నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# కడప గడపలో షర్మిలకు భారీ షాక్



**కడప :**ఏపీసీసీ చీఫ్ హోదాలో వైఎస్ షర్మిల ఏమి సాధించారు అంటే ఆమె ఏమి చెప్పుకుంటారో తెలియదు కానీ ఆమె పెర్ఫార్మెన్స్ బాగాలేదు అని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. కొంతమంది ఫుల్ సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోతే మరి కొందరు పార్టీని వీడుతున్నారు. ఒకనాడు పీసీసీ చీఫ్ గా పనిచేసి కాంగ్రెస్ ఫిలాసఫీ తో పాటు ఆ పార్టీ విధానాలు జనంలో బలంగా వినిపించిన మాజీ మంత్రి అనంతపురానికి చెందిన సాకే శైలజానాథ్ కాంగ్రెస్ ని వీడి వైసీపీలో చేరిపోయారు.చాలా మంది కాంగ్రెస్ బిగ్ షాట్స్ అయితే కాంగ్రెస్ తో తమకు పెద్దగా సంబంధం లేనట్లుగా ఉన్నారు. ఇక ఇపుడు షర్మిల సొంత జిల్లా కడప గడపలో చూస్తే భారీ షాక్ తగిలింది. ఒక కీలకమైన నాయకుడే పార్టీని వీడిపోయారు.కడపలో కాంగ్రెస్ టికెట్ మీద 2024 ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసిన ప్రముఖ మైనారిటీ నాయకుడు అఫ్జల్ ఖాన్ పార్టీకి రాజీనామా చేశారు. ఆయనకు ఆ ఎన్నికల్లో 24,500 ఓట్లు వచ్చాయి అంటే బలమైన నాయకుడి కిందనే లెక్క. మరి ఆయన ఎందుకు ఈ సీరియస్ డెసిషన్ తీసుకున్నారు అంటే షర్మిల ఒంటెద్దు పోకడలతో విసిగిపోయే అని అంటున్నారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలను పక్కన పెట్టి షర్మిల సొంత అజెండాతో ముందుకు సాగుతున్నారని చాలామంది పార్టీ వారు అభిప్రాయంతో ఉన్నారు. అందులో అఫ్జల్ ఖాన్ కూడా ఒకరు అని అంటున్నారు. ఆయన కాంగ్రెస్ లో ఉంటే ఇక కష్టమే అని ఆలోచించి తన దారి తాను చూసుకోవాలనే భావించి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.ఆయనను తెచ్చి 2024 ఎన్నికల్లో పోటీ పెట్టడం వల్లనే ముస్లిం మైనారిటీ ఓట్లలో చీలిక వచ్చి వైసీపీ కడపలో ఓటమి పాలు అయింది అన్నది ఒక విశ్లేషణ. మైనారిటీలో బలమైన నేతగా ఉన్న అఫ్జల్ ఖాన్ పార్టీని వీడడం కాంగ్రెస్ కి దెబ్బ. దానికి మించి షర్మిలకు భారీ షాక్ అని అంటున్నారు.ఇక కాంగ్రెస్ కి అసలే పెద్ద బలమున్న నాయకులు అయితే లేరు. మరి పాతిక వేల ఓట్లు తెచ్చే సామర్థ్యం ఉన్న అఫ్జల్ ఖాన్ లాంటి వారు పార్టీని వీడడం అంటే అసలే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ కి ఇది ఒక స్ట్రాంగ్ స్ట్రోక్ అని అంటున్నారుఇక కాంగ్రెస్ ని వీడిన అఫ్జల్ ఖాన్ ఏ పార్టీలో చేరుతారు అన్నది తెలియడం లేదు. ఆయన భవిష్యత్తు కార్యాచరణ అయితే తొందరలో ప్రకటించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఆయన టీడీపీలోకి వెళ్ళే చాన్స్ లేదని అంటున్నారు. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా బలమైన మాధవి రెడ్డి ఉన్నారు.దాంతో మరో నాయకుడిగా వెళ్తే సైడ్ అయిపోయినట్లే. దాంతో ఆయన వైసీపీలో ఏమైనా చేరుతారా అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే వైసీపీకి కూడా కడపలో నాయకత్వం కొరత ఉంది. మాజీ మంత్రి అంజాద్ భాషా పట్ల ప్రజలలో వ్యతిరేకత ఉంది. ఆయన వ్యతిరేకత వల్ల కూడా 2024 ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు ప్రత్యేకించి ముస్లిం సామాజిక వర్గంలో ఆయనకు పట్టు తగ్గుతోంది.దాంతో వైసీపీ కొత్త ముఖం కోసం చూస్తోంది అని అంటున్నారు. పైగా ఆయన గతంలో వైసీపీలో ఉన్న వారే. తమ బలం ఏంటో నిరూపించుకున్న వేళ వైసీపీలో చేరితే ఆయనకు మంచి ఆదరణ దక్కే చాన్స్ ఉందని అంటున్నారు. వైసీపీ కూడా ఈసారి కొత్త ముఖాలను పరిచయం చేయాలని అనుకుంటోంది. దాంతో అఫ్జాన్ ఖాన్ వైసీపీలో చేరవచ్చు అన్న చర్చ అయితే ఉంది.

# కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు


**విజయవాడ:**వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్రలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో తిరిగి ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుండటం, ఆ బిల్లుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మద్దతు ప్రకటించడంపై ముస్లింలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. వక్ఫ్ సవరణ బిల్లును నిరసిస్తూ ఈ రోజు విజయవాడలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంతేకాకుండా రంజాన్ సందర్భంగా ప్రభుత్వమిస్తున్న ఇఫ్తార్ విందులను బాయ్ కాట్ చేస్తూ తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అఖిల భారత ముస్లిం లాబోర్డు పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందులను ముస్లింలు బహిష్కరిస్తున్నట్లు స్థానిక ముస్లిం సంఘాల నేతలు చెబుతున్నారు.కేంద్రం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం సంఘాల నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును బహిష్కరిస్తున్నారు. ఏలూరు, గుంటూరు, విశాఖపట్నం సహా పలు ప్రాంతాల్లో ప్రభుత్వం



ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులను ముస్లింలు బహిష్కరించారు.నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు.ఏలూరులో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు హాజరుకాలేదు. జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ వైస్ చైర్మన్, టిడిపి నాయకులు అక్బర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ లో కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా జోక్యాన్ని ముస్లింలు సహించరని అందుకే ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందును బహిష్కరించినట్లు కలెక్టర్ వెట్రి సెల్వికి తెలిపారు. ముస్లింలకు జరుగుతున్న అన్యాయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురావడానికి తాము 10 మంది వచ్చామని చెప్పారు.ఈ సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని టీడీపీ ముస్లిం నేతలు కలెక్టర్‌ను కోరారు.

ప్రభుత్వాల పెత్తనం సరైనదికాదని, వక్ఫ్ భూముల స్వతంత్రతను కాపాడాలని ముస్లింలు డిమాండ్ చేస్తున్నారు.ఇది ముస్లింల హక్కులకు భంగం కలిగించే అంశమని ముస్లిం సంఘాలు చెబుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు కూటమి ప్రభుత్వం మద్దతు ఉపసంహరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సంఘాలు నిరసనలు ఉద్యమం చేపట్టాయి.వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై ముస్లింల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మద్దతు ప్రకటించడంతో ప్రభుత్వ ఇఫ్తార్ విందులను ముస్లింలు బహిష్కరిస్తూ నిరసనలు చేపడుతున్నారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాల్సి ఉంది.

# చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తా




**అమరావతి:**వైసీపీ నేత అంబటి రాంబాబు సీఎం చంద్రబాబు లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేసారు. ఎన్టీఆర్ మరణంతోనే టీడీపీ చనిపోయిందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న టీడీపీ చంద్రబాబు వెన్ను పోటు నుంచి పుట్టిన పార్టీగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ టీడీపీ ఏర్పాటు చేసే సమయంలో చంద్రబాబు ఎక్కడ ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేసారు. అవకాశ వాద రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన నేతగా విమర్శించారు. ఏనాడైనా తెలుగుదేశం జెండా ఒంటరిగా ఎగిరిందా అని అంబటి ప్రశ్నిం చారు. ఇతర పార్టీల జెండాలు పక్కన పెడితే కానీ టీడీపీ జెండా ఎగరలేదని ఎద్దేవా చేసారు.అంబటి వ్యాఖ్యలుచంద్రబాబు తెలుగు దేశం కు ఒంటరిగా ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేదని అంబటి పేర్కొన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ చేయాలని అనుకున్నాం, కానీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత చూస్తే చేయలేకపోతున్నామని అంటున్నారని చెప్పుకొచ్చారు. సిద్ధాంతాలతో పని లేకుండా అధికా రమే పరమావధిగా ఎవరితోనైనా జత కడతారని విమర్శించారు. అధికారం కోసం బీజేపీతో, తరువా త కమ్యూనిస్ట్ లతో, మళ్ళీ బీజేపీతో, ఇప్పుడు జనసేనతో జత కట్టారన్నారు. అవసరం తీరిన తరువాత ఆ పార్టీలను పక్కకుతోసేయడంలో చంద్రబాబు దిట్ట అంటూ అంబటి ధ్వజమెత్తారు. ఇక, చంద్రబాబు వారసత్వంను లోకేష్ రాజా పుణికిపుచ్చుకున్నారని విమర్శించారు.గత ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని విపరీతంగా సంపాదించారని అంబటి ఆరోపిం చారు. ఇప్పుడు మళ్ళీ మంత్రి అయిన తరువాత అధికార మదంతో మాట్లాడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేసారు. తన రెడ్‌బుక్ చూసి గుండెపోటు, బాత్రూమ్‌లో జారి పడిపోతున్నారంటూ వ్యం గ్యంగా మాట్లాడుతున్న లోకేష్ కు ముందుంది ముసళ్ళ పండుగ అని వ్యాఖ్యానించారు. ఈ రోజు వేధింపులకు గురవుతున్న ప్రతి ఒక్కరూ తమ బుక్కుల్లో లోకేష్ పేరు రాసుకుంటున్నారని అంబటి చెప్పుకొచ్చారు. కాంట్రాక్టర్ల కోసం పోలవరంను తాకట్టుపెట్టారని అంబటి విమర్శించారు. దయాఫ్రం వాల్ వేసే సిన తరువాత జగన్ కాఫర్ డ్యాంలను క్లోజ్ చేయలేదంటూ అర్థంలేని మాటలు మాట్లాడారని గుర్తు చేసారు.అధికారంను అడ్డం పెట్టుకుని దోచుకోవడం, జనానికి పంచడం, ఓట్లు కొనుగోలు చేయ డం చంద్రబాబుకు అలవాటని అంబటి మండిపడ్డారు. పోలవరం నిధులు ప్రభుత్వానికి మళ్లించి నట్లు రుజువు చేస్తే చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తానని అన్నారు. పోలవరాన్ని సర్వనా శనం చేసింది చంద్రబాబుయే నని విమర్శించారు. పోలవరం నిర్మాణం సమయంలో రాష్ట్ర ప్రభుత్వమే పోలవరానికి ముందుగా డబ్బులు ఖర్చు పెట్టిన తరువాత కేంద్రం రీయింబర్ చేయడానికి కేంద్రంతో చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.

# భక్తులకు బిగ్ అలర్ట్, దర్శనంలో తాజా మార్పులు

**తిరుమల:** టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. సామాన్య భక్తులకు మేలు చేసేలా దర్శనం లో సాంకేతికత ను వినియోగిస్తోంది. వేసవి రద్దీ వేళ బ్రేక్ దర్శనాల్లో ఐఏఎస్, ఐపీఎస్ ల సిఫారసు లేఖలను రద్దు చేయాలని భావిస్తోంది. అదే సమయంలో బ్రేక్ దర్శనాలు సుదీర్ఘంగా సాగుతున్న వేళ..సామాన్య భక్తులు ఇబ్బంది పడుతున్న అంశం పైన టీటీడీ ఫోకస్ చేసింది. అందులో భాగంగా వచ్చే వారం నుంచి బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పు చేస్తూ.. పైలెట్ ప్రాజెక్టుగా అమలు కు శ్రీకారం చుట్టనుంది.టీటీడీ తాజా నిర్ణయంటీటీడీ కొత్త నిర్ణయాల అమలుకు కసరత్తు చేస్తోంది. తిరుమలలో బ్రేక్ దర్శనాల కోసం ఒత్తిడి పెరుగుతోంది. తాజాగా తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను ఆమోదిస్తుండటంతో బ్రేక్ దర్శనాలకు ఎక్కువ సమయం పడుతోంది. దీంతో, సామాన్య భక్తులకు ఇబ్బందులు ఎదురవుతా యని గుర్తించారు. దీంతో, బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పులు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా వచ్చే వారం నుంచి శని, ఆది వారాల్లో రద్దీ ఎక్కువగా ఉండే రోజులు కావటంతో గతంలో నిర్వహించిన విధంగా ఉదయం ఆరు గంటల నుంచి బ్రేక్ దర్శనాలు ప్రారంభించాలని తాజాగా నిర్ణయం తీసుకున్నారు.కొద్ది రోజుల క్రితం జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో వచ్చిన ప్రతిపాదన మేరకు ఈ నిర్ణయం అమలుకు సిద్దం అయ్యారు. ప్రస్తుతం తిరుమలలో ఏపీ నుంచి ఏపీ ప్రజాప్రతినిధుల ద్వారానే 1,800 నుంచి 2 వేల వరకు బ్రేక్ దర్శనాలకు టికెట్లు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఐఏఎస్, టీటీడీ ఉద్యోగులు, కేంద్ మంత్రులు, సీఎంవోలు.. ఇలా మరో వెయ్యి నుంచి 1,500, టీటీడీ బోర్డు చైర్మన్, సభ్యులకు 580, స్వయంగా వచ్చే వీఐపీలు, టీటీడీ అధికారులు, దాతలకు కలిపి మరో 600 టికెట్లు, శ్రీవాణిట్రస్టుకు విరాళాలిచ్చే భక్తులకు 1,500 బ్రేక్ టికెట్లు



ఇస్తున్నారు. ఇలా వీఐపీ బ్రేక్ దర్శనాలు రోజుకు దాదాపు 7 వేల నుంచి 7,500 వరకు వెళ్లిపోతున్నాయి. ప్రస్తుతం వీరందరికీ దర్శనం చేయించడానికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సమయం తీసుకుంటు న్నట్లు చెబుతున్నారు.

దీంతో, బ్రేక్ దర్శన వేళల్లో మార్పులు చేయాలని టీటీడీ నిర్ణయించింది. అదే సమయంలో వేసవి రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో.. కొందరి సిఫారసు లేఖలను రద్దీ కాలం పూర్తయ్యే వరకూ రద్దు చేయాలని భావిస్తోంది. దీంతో.. ఏప్రిల్ 5వ తేదీ నుంచి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, స్థానిక అధికారులు, ప్రభుత్వ సంస్థలకు ఇచ్చే సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాన్ని రద్దు చేయనున్నారని తెలుస్తోంది. కేవలం స్వయంగా వచ్చే అధికారులకు మాత్రమే అవకాశం కల్పిస్తారని సమాచారం. ఈ అంశం పైన టీటీడీ ప్రభుత్వా నికి సమాచారం ఇచ్చినట్లు చెబుతున్నారు. ఒకే రద్దు చేయకుండా చేయాలని భావిస్తున్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..